# అమృత బిందు ఉపనిషద్

(బ్రహ్మ బిందు ఉపనిషద్)

**20.** కృష్ణ యజుర్వేదము

తెలుగు సేత:

## నారాయణ

మంత్రపురి

**Date: 07-07-2025**
అమృత దినము

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# అమృత బిందు ఉపనిషద్

## (బ్రహ్మ బిందు ఉపనిషద్)

## **20.** కృష్ణ యజుర్వేదము

తెలుగు సేత:

## నారాయణ

మంత్రపురి

**Date: 07-07-2025**

అమృత దినము


శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# అమృత బిందు ఉపనిషద్ (బ్రహ్మ బిందు ఉపనిషద్)


## 20. కృష్ణ యజుర్వేదము

తెలుగు సేత: నారాయణ

మొదటి ముద్రణ: జులై – **2025**

అమూల్యము

డి.టి.పి. కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

**H.No: 9-9/A,** తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

**E-mail: srssadan@gmail.com**

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, **H.NO: 4-6-143/144,**

తిలక్ రోడ్, కరీంనగర్ – **505001.** తెలంగాణ.

ఓం

# అమృతబిందు ఉపనిషద్

## (బ్రహ్మ బిందు ఉపనిషద్)

## 20. కృష్ణ యజుర్వేదము

ఓం సహ నావవతు సహ నౌ భునక్తు సహ వీర్యం కరవావహై .
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై .. ఓం శాంతిః శాంతిః శాంతిః .

హరిః ఓం ..

ప్రార్థన

కలిసి మనల యతడు పోషించుగాక
కలిసి మనల యతడు రక్షించుగాక
కలిసి శక్తితో పనులు చేసెదముగాక
కలిసి యుండెదముగాక ద్వేశంబులేక
ఓం శాంతిః శాంతిః శాంతిః

1. మనో హి ద్వివిధం ప్రోక్తం శుద్ధం చాశుద్ధమేవ చ.
అశుద్ధం కామసంకల్పం శుద్ధం కామవివర్జితం .. 1..

1. మనస్సు రెండు తీర్లు యని చెప్పబడెను
శుద్ధము మరియు అశుద్ధము గూడ
అశుద్ధము కామ సంకల్పయుతము
శుద్ధము కామ వివర్జితము

2. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః.
బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతం..2..

2. మనస్సుయే కారణము మనుష్యులకు
బంధమోక్షములు రెండింటికిని
బంధము విషయాసక్త మనము వలన
ముక్తి నిర్విషయ మనము వలన
అనియట్లు తలుపబడెను సరిగ

3. యతో నిర్విషయస్యాస్య మనసో ముక్తిరిష్యతే.
అతో నిర్విషయం నిత్యం మనః కార్యం ముముక్షుణా..3..

3. నిర్విషయ మనస్సు ముక్తి కలిగించును
కావున మనస్సును నిర్విషయము
పూర్తిగ ఎపుడును చేయవలయు
ముముక్షువులు, సాధకులు నిత్యము.

4. నిరస్తవిషయాసంగం సంనిరుద్ధం మనో హృది.
యదాऽऽయాత్యాత్మనో భావం తదా తత్పరమం పదం.4..

4. మనస్సు విషయములు లేకుండ చేయవలయు
నిరుద్ధము చేసి, మనస్సును హృదిన నిలిపి.
ఎపుడు వచ్చును స్వఆత్మ భావము
అపుడు అది ఆ పరమ పదము యగును.

5. తావదేవ నిరోద్ధవ్యం యావద్ధృది గతం క్షయం.
ఏతజ్జ్ఞానం చ ధ్యానం చ శేషో న్యాయశ్చ విస్తరః .. 5..

5. అంతవరకు మనస్సును నిరోధించవలయు,
ఎంతవరకు హృదయమున కరిగి పోవును.
ఇదియె జ్ఞానము మరియు ధ్యానము కూడను
మిగిలినదంతయును న్యాయ విస్తారము.

6. నైవ చింత్యం న చాచింత్యం న చింత్యం చింత్యమేవ చ.
పక్షపాతవినిర్ముక్తం బ్రహ్మ సంపద్యతే తదా .. 6..

6. చింతించవలదు చింతించ వలయు
చింతించ వలదు చింతించు దాని గూర్చి
పక్షపాతము లేక వుండ వలయు
బ్రహ్మము సంప్రాప్తమగును యపుడు.

7. స్వరేణ సంధయేద్యోగమస్వరం భావయేత్పరం.
అస్వరేణానుభావేన నాభావో భావ ఇష్యతే .. 7..

7. స్వరమున సంధించవలయు యోగమున
అస్వరము గూర్చి భావించ వలయు నంత
అస్వరము అనుభవము యైన
అభావముయే భావమగును.

8. తదేవ నిష్కలం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనం.
తద్బ్రహ్మాహమితి జ్ఞాత్వా బ్రహ్మ సంపద్యతే ధ్రువం .. 8..

8. అదియె కళలు లేని బ్రహ్మము
నిర్వికల్పము మరి నిరంజనము
ఆ బ్రహ్మము నేనని తెలిసినంత
బ్రహ్మము సంపన్నమగును, ధృవము.

9. నిర్వికల్పమనంతం చ హేతుదృష్టాంతవర్జితం.
అప్రమేయమనాదిం చ యజ్జ్ఞాత్వా ముచ్యతే బుధః .. 9..

9. నిర్వికల్పము అనంతము కూడ
బ్రహ్మము హేతువు దృష్టాంతము లేనిది
అప్రమేయము ఆది లేనిది కూడను
అది తెలిసిన బుధులు మోక్షమందుదురు.

10. న నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః.
న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా .. 10..

10. నిరోధము లేదు ఉత్పత్తిలేదు
బద్ధుడు లేదు సాధకుడు లేదు
ముముక్షువు లేదు ముక్తుడు లేదు
ఇదియె పరమార్థము తెలియ.

11. ఏక ఏవాత్మా మంతవ్యో జాగ్రత్స్వప్నసుషుప్తిషు.
స్థానత్రయవ్యతీతస్య పునర్జన్మ న విద్యతే .. 11..

11. ఒకటియే ఆత్మా అని తెలియ వలయు
తెలివి, కల, నిద్రలందు గూడ
ఈ స్థానములు మూడింటికతీతమైనవానికి
ఇక పునర్జన్మముండబోదు.

12. ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః.
ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్ .. 12..

12. ఒకటియే ఒక భూతాత్మ, జీవాత్మ
జీవి, ప్రతి జీవియందు వ్యవస్థితమ్ము
ఒకటియైనను పెక్కుగ కనిపించుచుండు
జలములలో చంద్రుని విధము.

13. ఘటసంవృతమాకాశం నీయమానో ఘటే యథా.
ఘటో నీయేత నాకాశః తద్వజ్జీవో నభోపమః .. 13..

13. కుండలోనున్న ఆకాశము
కదులుచున్నపుడు కుండయెపుడు
కుండ కదులును ఆకాశము కాదు
అట్లు జీవము ఆకాశము కదలవు.

14. ఘటవద్వివిధాకారం భిద్యమానం పునః పునః.
తద్భేదే న చ జానాతి స జానాతి చ నిత్యశః .. 14..

14. కుండవలె వివిధాకారములువున్న
ఆకాశము ఒకతరుగనె వుండు
కుండల భేదము ఆకాశము ఏకత్వము
ఎవరు తెలియుదురు వారు తెలియుదురు.

15. శబ్దమాయావృతో నైవ తమసా యాతి పుష్కరే.
భిన్నే తమసి చైకత్వమేక ఏవానుపశ్యతి .. 15..

15. శబ్ద మాయావృతము కాక
తమస్సు హృదయమున లేక
తమస్సుకు భిన్నమై కూడ
ఏకత్వమనుభూతియగును

16. శబ్దాక్షరం పరం బ్రహ్మ తస్మిన్క్షీణే యదక్షరం.
తద్విద్వానక్షరం ధ్యాయేద్యదీచ్ఛేచ్ఛాంతిమాత్మనః .. 16..

16. శబ్దము అక్షరములందు
స్థితమున్నది పరబ్రహ్మ
కావున విద్వానుడు అక్షరమును ధ్యానించ వలెను
కోరిన యెడల ఆత్మయందలి శాంతిని.

17. ద్వే విద్యే వేదితవ్యే తు శబ్దబ్రహ్మ పరం చ యత్.
శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి .. 17..

17. రెండు విద్యలు తెలియ వలెను
శబ్ద బ్రహ్మ పరబ్రహ్మ కూడ
శబ్ద బ్రహ్మలో నిష్ణాతుడు
పరబ్రహ్మమునకు వెళ్ళును.

18. గ్రంథమభ్యస్య మేధావీ జ్ఞానవిజ్ఞానతత్పరః.
పలాలమివ ధాన్యార్థీ త్యజేద్గ్రంథమశేషతః .. 18..

18. గ్రంథమభ్యసించు మేధావి
జ్ఞాన విజ్ఞాన తత్పరుడు!
ఊకవలె త్యజించవలెను గ్రంథము
అశేషముగ ధాన్యము కోరువాని రీతి.

19. గవామనేకవర్ణానాం క్షీరస్యాప్యేకవర్ణతా.
క్షీరవత్పశ్యతే జ్ఞానం లింగినస్తు గవాం యథా .. 19..

19. గోవులు అనేక వర్ణముల నుండు
క్షీరముల వర్ణము ఏకము
క్షీరమువలె చూడవలెను జ్ఞానము
వివిధ గ్రంథములందుండు దాని.

20. ఘృతమివ పయసి నిగూఢం భూతే భూతే చ వసతి విజ్ఞానం.
సతతం మనసి మంథయితవ్యం మనో మంథానభూతేన..20..

20. పాలయందు నేయి వోలె నిగూడము
భూత భూతములందుండు జ్ఞానము
సతతము మనమునందు చిలుక వలెను
లోనున్న జ్ఞానము బయటకు వచ్చు కొరకు

21. జ్ఞాననేత్రం సమాధాయ చోద్ధరేద్వహ్నివత్పరం.
నిష్కలం నిశ్చలం శాంతం తద్బ్రహ్మాహమితి స్మృతం .. 21..

21. జ్ఞాన నేత్రమును బాగుగ ధరించి
లేపవలెను పరమును అగ్ని వోలె
నిష్కలము, నిశ్చలము, శాశ్వతముయైన
ఆ బ్రహ్మమునేనని గుర్తుపట్టి

22. సర్వభూతాధివాసం యద్భూతేషు చ వసత్యపి.
సర్వానుగ్రాహకత్వేన తదస్మ్యహం వాసుదేవః .. 22..

22. సర్వభూతముల నివసించును
యేది భూతమునయుండును
సర్వానుగ్రహము వలన
ఆ బ్రహ్మము వాసుదేవుడు నేను.

23. ఓం సహ నావవతు సహ నౌ భునక్తు సహ వీర్యం కరవావహై.
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ..
ఓం శాంతిః శాంతిః శాంతిః.

23. కలిసి మనల యతడు పోషించుగాక
కలిసి మనల యతడు రక్షించుగాక
కలిసి శక్తితో పనులు చేసెదముగాక
కలిసి యుండెదముగాక ద్వేషంబులేక
ఓం శాంతిః శాంతిః శాంతిః

హరిః ఓం

.. ఇతి కృష్ణ యజుర్వేదేఽమృతబిందూపనిషత్ సమాప్తా ..

కృష్ణ యజుర్వేదమందలి అమృత బిందు ఉపనిషద్ సంపన్నం